## 199 క్రీస్తు సిలువయే మన మహిమ

రా – ఆనందభైరవి (చాయ: నాకై చీలిన యుగ) తా – కురుజంపె

సిరులెల్ల వృధ కాఁగఁ – [1]పరికించి నాకున్న – గురువముఁ దిరస్కరింతున్ = [2]వెర మహిమ రారాజు – మరణాద్భుతపు సిలువ – [3]నరయుచున్నట్టి వేళన్ – ముఖ్యము లైన ॥సిరు లెల్ల॥

1. ఓ కర్త నా దేవుఁ – డౌ క్రీస్తు మృతియందుఁ – గాక మరి [4]మురియ నీయకు = [5]ప్రాకట [6]భ్రమకారి – వ్యర్ధ వస్తువులను – ప్రభుని రక్తంబు కొరకై – త్యజించెదను ॥సిరు లెల్ల॥

2. చారు మస్తక హస్త – పాదములవలన వి – చారంబు దయయుఁ గలసి = సారెఁ బ్రవహించుచున్నది చూడు మెపుడిట్టి – దారి గలదా ముళ్లు – తగు కిరీటం బౌన ॥సిరు లెల్ల॥

3. వాని నిజ రక్తంబు – వస్త్రంబువలె సిలువ – పై నతని తనువు గప్పె = ఐననేనీ లోక – మంతటికి మృతుఃడనై – తిని నా కీ లోకము – మృతంబయ్యె ॥సిరు లెల్ల॥

*– విలియం దాసన్*

## 200 స్త్రీలు సిలువచెంత ధ్యానించుట

రా – సారంగ (చాయ: వచ్చి గాబ్రియేలు) తా – త్రిపుట

చేడియలు గుంపుగూడిరి – క్రీస్తు – జాడఁ గని[7]తాల్మి నీడిరి = [8]ఆడికలనోర్చి నేఁడు మన పాఁలి – వాఁడుసిలువ ను – న్నాడు గదె యంచు ॥చేడియలు॥

1. వారి మొగములు వాడెను – యేసు – వారి వెత లెల్ల జూడను = [9]నీరు [10]దృక్సర – సీరుహములందు – జార తమ కొన – గోరులను [11]మీటి ॥చేడియలు॥

---

[1]విచారించి. [2]ఆశ్చర్యమైన. [3]విచారించుచు. [4]అతిశయింపనియ్యకుము. [5]ప్రసిద్ధముగా. [6]మోసపుచ్చు. [7]ఓర్పు. [8]నిందలు. [9]కన్నీళ్లు. [10] కమలములవంటి కన్నులనుండి. [11]చిమ్మి.